జూన్ ఒకటి నుంచి ధరల పెంపుపై ఆందోళన

వామపక్ష పార్టీల నాయకుల వెల్లడి



మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ

లక్ష్మీపురం: పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యావసరాల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా జూన్ ఒకటి నుంచి 9వ తేదీ వరకు ఆందోళన నిర్వహించనున్నట్లు వామపక్ష పార్టీలు వెల్లడించాయి. గుంటూరు బ్రాడీపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో వామపక్షాల సమావేశం శనివారం నిర్వహించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, సీపీఐ నగర కార్యదర్శి ఎ.అరుణ్‌కుమార్, సీపీఐ(ఎంఎల్) నాయకులు యు.నాగేశ్వరరావు, సీపీఐ(ఎంఎల్) రెడ్‌స్టార్ రాష్ట్ర నాయకులు మన్నవ హరిప్రసాద్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు వి.నరసింహారావు, సీపీఐ(ఎంఎల్) ప్రజాపోరు నాయకులు పి.కొటేశ్వరరావు, ఎం.సీపీఐ(యూ) నాయకురాలు డి.నాగలక్ష్మి విలేకరులలో మాట్లాడారు. జూన్ ఒకటి నుంచి 7వ తేదీ వరకు ప్రచారం నిర్వహించాలని, అనంతరం 9వ తేదీన రాస్తారోకో చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో కరపత్రాలను ప్రజల్లో విస్తృతంగా పంపిణీ చేయాలని, 4వ తేదీన గుంటూరులో సదస్సు నిర్వహించాలని, 9వ తేదీన జరిగే రాస్తారోకో పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎం నాయకులు పాశం రామారావు, కె.నళినీకాంత్, ఈమని అప్పారావు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి సన్మానం



ఉద్యోగ విరమణ పొందిన వారితో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం: పోలీస్ శాఖలో ఆరోగ్యంగా ఉద్యోగ విరమణ చేయడమనేది సంతోషకరమని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. ఎస్ఐలు షేక్ సలాం(పెదకాకాని పీఎస్), ఎం.బ్రహ్మయ్య(తెనాలి పీసీఎస్), ఏఎస్ఐలు కె.రాజశేఖర్‌బాబు(నల్లపాడు పీఎస్), అన్వర్ బాషా(ఎస్‌బీ), షేక్ సత్తార్(దుగ్గిరాల పీఎస్), రాధాకృష్ణమూర్తి(కాకుమాను పీఎస్), హెడ్‌కానిస్టేబుళ్లు సీహెచ్ చంద్రశేఖర్‌రావు(పెదకాకాని పీఎస్), నున్న సాంబశివరావు(నగరంపాలెం పీఎస్), ఏఆర్ హెడ్‌కానిస్టేబుళ్లు కరిముల్లాఖాన్, ఎస్.వరప్రసాద్‌రావు ఉద్యోగ విరమణ పొందారు. ఈ మేరకు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని హాల్‌లో సత్కరించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పలు స్థాయిల్లో పోలీస్ శాఖకు సేవలందించడం అభినందనీయమని అన్నారు. మిగతా జీవితాన్ని ఆనందంగా జీవించాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీలు జీవీ రమణమూర్తి (పరిపాలన), ఏ హనుమంతు(ఏఆర్), ఎస్‌బీ డీఎస్పీ అళహరి శ్రీనివాస్, వెల్ఫేర్ ఆర్ఐ సురేష్, జిల్లా పోలీస్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మయ్య, కరిముల్లా, హుస్సేన్, మైల సాంబశివరావు, పీఆర్‌ఓ శ్రీనివాసరావు, పోలీస్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు దళవాయి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని కాపాడుకుందాం..

- ల్యాండ్ బ్యాంకును వ్యతిరేకించండి
- పాలకుల విధానాలతో రైతు కుదేలు
- రాజధాని రైతు సంఘం మహాసభలో రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య



రైతు సంఘం జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

తాడేపల్లి రూరల్(మంగళగిరి): వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం ద్వారానే దేశాన్ని రక్షించుకోగలమని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య పేర్కొన్నారు. శనివారం ఉండవల్లిలో రాజధాని రైతు సంఘం 3వ మహాసభ నిర్వహించారు. మహాసభకు అధ్యక్షవర్గంగా ఎస్‌కే పేరు సాహెబ్, జి.నాగేశ్వరరావు వ్యవహరించారు. తొలుత రైతు సంఘం జెండాను ప్రజాసంఘాల కార్యాలయం ఎదుట టి.బక్కిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో రైతాంగానికి రెట్టింపు ఆదాయం తెస్తామన్న మోదీ, కూటమి ప్రభుత్వం రైతులు ఆత్మహత్యలు చేసుకునే విధానాలకు నెట్టివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువులు వాడకం సగానికి తగ్గించేశారని విమర్శించారు. స్వామినాథన్ కమిటీ సిఫార్సులు అమలు చేస్తేనే వ్యవసాయం మనుగడని పేర్కొన్నారు. పాదుపు పేరుతో ఆహార పదార్థాలు, నూనెలు తగ్గించి వాడమంటున్నారని, పాలన చేతకాని ప్రభుత్వాలలే ఇటువంటి విధానాలను అనుసరిస్తున్నాయని విమర్శించారు. దేశంలో తీవ్రంగా ఎరువుల కొరత ఉన్నా ప్రభుత్వాలు సమాధానం చెప్పలేక దాటవేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న ల్యాండ్ బ్యాంక్ విధానం రైతులను భూముల నుంచి వెళ్లగొట్టడానికే అని స్పష్టం చేశారు. డిజిటల్ అగ్రికల్చర్ మిషన్ పేరుతో 65 శాతం మంది ఆధారపడిన వ్యవసాయాన్ని 10 శాతానికి కుదించే ప్రయత్నం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ అనుసరిస్తున్న విదేశాంగ విధానం వల్ల రూపాయితో డాలర్ విలువ తీవ్రంగా పడిపోయిందని విమర్శించారు. అమెరికాలో 10 లక్షల మంది భారతీయులు వీసా రాక, ఉద్యోగాలు దొరక్క ఇబ్బంది పడుతుంటే కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని విమర్శించారు. మహాసభలో రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి జొన్న శివశంకరరావు, ప్రజా సంఘాల నాయకులు ఎం.రవి, కె.జగదీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

ఫార్మసీ ఆఫీసర్స్‌కు ప్రమోషన్

గుంటూరు మెడికల్: ఫార్మసీ ఆఫీసర్స్‌గా పనిచేస్తున్న ముగ్గురికి శనివారం సీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్‌గా ఉద్యోగోన్నతి లభించింది. గుంటూరు ప్రాంతీయ వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు(ఆర్డీ) డాక్టర్ జి.శోభారాణి ఉద్యోగోన్నతి కౌన్సెలింగ్ నిర్వహించి ముగ్గురికి ప్రమోషన్ ఆర్డర్స్ ఇచ్చారు. గుంటూరు జీజీహెచ్‌లో ఫార్మసీ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎ.వి.జయలక్ష్మి సీనియర్ ఫార్మసీ ఆఫీసర్‌గా ఉద్యోగోన్నతి పొంది పిడుగురాళ్ల జీజీహెచ్‌కు బదిలీ అయ్యారు. బాపట్ల జిల్లా దగ్గుబాడులో పనిచేస్తున్న కె.లక్ష్మీకుమారి ప్రమోషన్ పొంది పిడుగురాళ్ల జీజీహెచ్‌కు బదిలీ అయ్యారు. గోరంట్ల ప్రభుత్వ జ్వరాల ఆస్పత్రిలో పనిచేస్తున్న మల్లేశ్వరి గుంటూరు జీజీహెచ్ ఫార్మసీ ఆఫీసర్‌గా ఉద్యోగోన్నతి పొందారు. కౌన్సెలింగ్ ప్రక్రియలో ఆర్డీ డాక్టర్ శోభారాణితో పాటు, డెప్యూటీ డైరెక్టర్ బండి పాల్ సుధాకర్, ఆఫీస్ సూపరింటెండెంట్‌లు విజయకుమార్, సత్యం, సీనియర్ అసిస్టెంట్ గాబ్రియేల్ పాల్గొన్నారు.

15 నుంచి ఉపాధి కోర్సులలో శిక్షణ

కొరిటెపాడు(గుంటూరు): యూనియన్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలో జూన్ 15వ తేదీ నుంచి ఉచిత స్వయం ఉపాధి కోర్సులు శిక్షణ ఇవ్వనున్నటు సంస్థ డైరెక్టర్ టి.సందీప్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రిఫ్రిజరేటర్, ఏసీ సర్వీసింగ్ కోర్సుకు జూన్ 15వ తేదీన ప్రారంభం అవుతుందని, టైలరింగ్ కోర్సు జూన్ 29న, బ్యూటీ పార్లర్ మేనేజ్ మెంట్ కోర్స్ జూలై 1వ తేదీన ప్రారంభం అవుతుందని వివరించారు. పూర్తి వివరాలకు 0863-2336912, 9700687696, 8125397953, 9949930155 సంప్రదించాలని కోరారు.

మొక్కజొన్న, పొగాకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు, రంగారెడ్డి, పి.శివాజీ, నేతలు

లక్ష్మీపురం: మొక్కజొన్న, పొగాకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు కోరారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి అధ్యక్షతన గుంటూరు కొత్తపేటలోని మల్లయ్య లింగం భవన్‌లో శనివారం సంఘ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి వినియోగించే ట్రాక్టర్లకు, ఆయిల్ ఇంజన్లకు డీజిల్ లీటరు రూ.30లకు సరఫరా చేయాలని కోరారు. వ్యవసాయానికి వినియోగించే డ్రోన్‌లకు, పవర్ స్ప్రేయర్లకు రూ.50లకు లీటర్ పెట్రోలు సరఫరా చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొగాకు న్యాయమైన ధర కల్పించి, పొగాకు బోర్డు ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మొక్కజొన్న, జొన్న, అపరాలకు రైతులు నష్టపోకుండా స్వామినాథన్ సిఫార్సు మేరకు 50 శాతం మిగులు ఉండునట్లు కొనుగోలు చేయాలన్నారు. సమావేశంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చల శివాజీ, కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కౌలు రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కంజుల వితల్ రెడ్డి, పీవీ జగన్నాథం, సీపీఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, నాయకులు ముప్పాళ్ల శివశంకరరావు, పచ్చలసాంబశివ రావు, ఆంజనేయులు ,వేణు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలు అందజేత



నెహ్రూనగర్(గుంటూరు ఈస్ట్): విద్యతోనే అత్యుత్తమ స్థానాలను దక్కించుకోవచ్చని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన కురుబ, కురుమ, కురువ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడంతోపాటు, వారికి నగదు, బ్యాగులు అందజేశారు. మంత్రి మాట్లాడుతూ అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులకు కుల సంఘాలు బాసటగా నిలవడం అభినందనీయమన్నారు. బీసీ గురుకులాలు, హాస్టల్లో నిరంతరం విద్యుత్తుకు ఇన్వర్టర్లను అమర్చుతున్నామని చెప్పారు. క్రీడలకు ప్రోత్సాహం ఇచ్చేలా స్పోర్ట్స్ కిట్లు అందజేయనున్నట్లు వివరించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని మంత్రి పిలుపునిచ్చారు.

అప్తమాలజీ హెచ్ఓడీగా డాక్టర్ శ్రీదేవి

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్ కంటి వైద్య విభాగాధిపతిగా డాక్టర్ శ్రీదేవిని నియమిస్తూ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వి.సుందరాచారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. కంటి వైద్య విభాగాధిపతిగా పనిచేస్తున్న డాక్టర్ రవిబాబు ఉద్యోగ విరమణతోపాటు, డాక్టర్ శ్రీదేవిని హెచ్ఓడీగా నియమించారు.

ఎయిమ్స్‌లో మహిళ అదృశ్యం



తాడేపల్లి రూరల్: పట్టణ పరిధిలోని ఎయిమ్స్‌లో రోగికి సహాయకురాలిగా వచ్చిన మహిళ అదృశ్యమైంది. ఈ మేరకు రోగి పి.శ్రీలక్ష్మి శనివారం మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాలు.. బాపట్ల జిల్లా చినగంజాంకు చెందిన శ్రీలక్ష్మి వైద్య నిమిత్తం ఎయిమ్స్‌కు వస్తూ తన బంధువైన మహాలక్ష్మిని సహాయకురాలిగా వెంట తెచ్చుకుంది. మతి స్థిమితం లేకపోవడంతో మహాలక్ష్మి ఈ నెల 29వ తేదీన అదృశ్యమైందని ఫిర్యాదులో పేర్కొంది. వివరాలకు 7995201371, 8074102715 సంప్రదించాలని కోరారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)

CO-SAM (స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్), డి.నెం. 9-35, కావూరి టవర్స్, కామయ్య తోపు, కానూరు, విజయవాడ-520007, ఫోన్: 63628 44637, ఇ-మెయిల్ : cs8332@pnb.co.in

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 9(1) తో చదువుకోవలసిన రూలు 8(6) ప్రకారం సెక్యూరిటైజేషన్ & ...

బ్రాంచ్ పేరు : BO: గుంటూరు

ఇ-వేలం తేది & సమయం: 23.06.2026, ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04:00 గం.ల వరకు

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 23.06.2026, మ॥ 03:00 గం.ల వరకు

రిజర్వు ధర : రూ. 11.00 లక్షలు ధరావత్తు : రూ. 1.10 లక్షలు బిడ్ పెంపుదల మొత్తం : రూ. 0.10 లక్షలు

SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్దమైన అమ్మకం ప్రకటన

తేది: 20.05.2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా

జోనల్ ఆఫీస్ స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్, 3-5-822/5, మొదటి అంతస్తు, హైదర్‌గూడ మెయిన్ రోడ్డు, హైదర్‌గూడ, హైదరాబాద్ - 500029. Email: armhyd@bankofbaroda.co.in

[See Proviso to Rule 9(1)] of The Security Interest (Enforcement) Rules, 2002

SARFAESI యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

రిజర్వు ధర	ఇ-వేలం తేది మరియు సమయం
(1) రూ. 8,10,00,000/- (2) ధరావత్తు : రూ. 81,00,000/- (3) బిడ్ పెంపుదల: రూ. 5,00,000/-	23-06-2026 ఉ 11.00 గంటల నుండి మ 15.00 గంటల వరకు

ప్రదేశం : హైదరాబాద్, తేది : 30-05-2026 సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా



సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

KSR Acadamy of LAW నరసరావుపేటలోని పాతూరు నందు AIBE & LAW క్లాసులు నిర్వహించబడును. సం ప్ర: 9948548749, 8519819399

REAL ESTATE

Fully Furnished 2BHK Flat for Sale in Nallapadu. Ready to Occupy. No GST. For details: Contact: 9553588834

HOUSE FOR SALE

LAND FOR SALE

OLD BUILDING

PLOT FOR SALE

TO-LET

TO-LET COMMERCIAL

SERVICES

BUSINESS OFFER

WANTED DEALERS

WANTED

Wanted Lady Principal / Vice Principal / AO / Incharge, Mother Teachers, Helping Teachers & Subject Teachers. Apple School, Krishna babu Nagar, Gujjanagundla, Guntur.

Wanted Lady Teachers with B.Ed. Mighty EM School, Cobaldpet, 2nd line main road, Gnt. ✆ 9573426908, 9948597670

Required Teachers for Subjects Maths, Social, English, PT, & 2nd class Mother Teacher, For a School in GNT. 8099970673

Wanted House Keeping and Office boy to work in a reputed Company at Guntur. Contact: 9133399257

VIVEKANANDA SCHOOL WANTED TEACHERS 1). IIT-JEE MATHS G6-10 UPTO RS.45000/M 2). SOCIAL G6-10 UPTO RS.40000/M 3). ENGLISH & EVS G1-5 UPTO RS. 30000/M FREE FOOD & STAY. 8309470945, 8919321523, PULIVENDULA, AP-516390.

సాక్షి క్లాసిఫైడ్స్ 7075167663 7075167541

గమనిక